క్లుప్తంగా

శ్రీనివాస్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు



చౌదరి శ్రీనివాస్

గార: ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ గాయకుడిగా విశిష్ట సేవలందిస్తున్న మండలంలోని జొన్నలపాడు గ్రామానికి చెందిన చౌదరి శ్రీనివాస్ ఇండియన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక య్యారు. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారానికి శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు సంస్థ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ శుక్రవారం ప్రకటించారు. వచ్చే నెల 2న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారాన్ని అందజేస్తామని పేర్కొన్నారు.

ముద్దాడ విద్యార్థుల ప్రతిభ



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఎచ్చెర్ల: శ్రీకాకుళం పట్టణానికి చెందిన బాల కథా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన పద్య పోటీల్లో ముద్దాడ ప్రాథమిక పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు లభించాయి. వీరిని సర్పంచ్ ముద్దాడ శంకర్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, పద్మజా, గణపతిరావు, శ్రీనివాసరావు, అమరావతి పాల్గొన్నారు.

జిరాయితీ భూమిలో నిర్మాణాలపై విచారణ



విచారణ చేపడుతున్న అధికారులు

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలో పుప్పాల జయలక్ష్మి, జగదేశ్వరావు తమ జిరాయితీ భూమిలో కమ్యూనిటీ భవనం, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని గతంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందన లేకపోవడంతో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఎం.శ్రీకాంత్, ఎస్ఐ వై.మధుసూదన రావు, ఎంపీడీఓ జి.రామకృష్ణారావు, సర్వేయర్ శాంతారావు, ఆర్ఐ రాధ, సిబ్బంది శుక్రవారం విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన వివరాల మేరకు హద్దులను చూపించి రాళ్ల ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఎచ్చెర్ల: సివిల్ సప్లయ్ గోదాముల్లో పని చేస్తున్న హమాలీల కూలి రేట్లు పెంచి జీవోను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం బంద్ నిర్వహించారు. రాష్ట్ర యూనియన్ ఏఐయూటీసీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు చెక్కల గోవిందరావు, జిల్లా మేస్త్రీ శ్రీమన్నారాయణల ఆధ్వర్యంలో లావేరు సివిల్‌సప్లయ్ గోదాము వద్ద కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంగి గౌరీశంకర్, తొగరావు రాంబాబు, పసుపురెడ్డి భుజంగరావు, జగదీష్, బారుకుల శంకర్, లంకలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో వైద్య శిబిరం



వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురం సచివాలయం వద్ద శుక్రవారం నెల్లిమర్ల మిమ్స్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొల్లి ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కాగితాల కృష్ణారెడ్డి ప్రారంభించారు. 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ మేనేజర్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే 'ఉజ్వల' లక్ష్యం



జి.సిగడాంలో డ్వాక్రా వలంటీర్లకు పుస్తకాలను అందజేస్తున్న అధికారులు, నాయకులు

రణస్థలం/జి.సిగడాం/గార/ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల్లోని చదువుకు దూరంగా ఉన్న వారిని గుర్తించి అక్షరాస్యత వైపు అడుగులు వేయించడమే ఉజ్వల కార్యక్రమ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో రెండో విడత ఉల్లాస్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించారు. డ్వాక్రా వలంటీర్లు, సీఎఫ్‌లకు శిక్షణ ఇచ్చి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మండల కోర్డినేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముంచేస్తున్న మంచు



ఉల్లివలసలో విరబూసిన మామిడి పూత



బాతువలో మందులను పిచికారి చేస్తున్న మామిడి రైతులు

- జీడి, మామిడి తోటలకు పొగ మంచు దెబ్బ
- విపరీతంగా కురుస్తున్న మంచు ధాటికి మాడిపోతున్న పూత
- ఏటా నష్టాలు తప్పడం లేదని రైతుల ఆవేదన

జి.సిగడాం: ఈ ఏడాది పూత ఆశాజనకంగా ఉందని ఆనందించిన జీడి, మామిడి రైతులకు పొగమంచు కలవరపెడుతోంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం 9 గంటల వరకు ఎన్నడూ లేనంత దట్టంగా మంచు కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

పొగమంచు, తేనెమంచు ధాటికి జీడితోటల్లో పూతరాలిపోవడంతో ఆవేదనకు గురవుతున్నారు. జి.సిగడాం మండలంలో పున్నాం, ఎందువ, బాతువ, ఉల్లివలస, డి.ఆర్.వలస, నడిమివలస, ఎస్‌పీఆర్‌పురం తదితర గ్రామాల్లో సుమారు 3 వేల ఎకరాలకుపైగా జీడిమామిడి తోటలు ఉన్నాయి. ఈ ఏడాది ఆశాజనంగా పూత రావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇంతలో పొగమంచు, తెగుళ్ల ఉధృతి పెరగడంతో మళ్లీ ఆందోళన మొదలైంది.

సస్యరక్షణ చర్యలు..

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. పూతను కాపాడుకునేందుకు, తెగుళ్ల నుంచి రక్షణ పొందేందుకు వేప పిండి, ఇతర ఎరువులను ద్రావణం రూపంలో పిచికారీ చేస్తున్నారు. ఉద్యానవనశాఖ అధికారులు కూడా స్పందించి పూతను పరిరక్షించేందుకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పూత నిలిస్తేనే..



సుమారు ఇరవై ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నా ఏటా మంచు, తెగుళ్ల ధాటికి నష్టాలే మిగులుతున్నాయి. తోటల్లో పూత నిలిస్తేనే దిగుబడి వచ్చేది. లేదంటే ఏడాది కష్టమంతా వృథాయే.

–బూటు అప్పారావు, రైతు, బాతువ, జి.సిగడాం

మందులకే రాదు..



పూత నిలబెట్టేందుకు పిచికారి చేసిన మందులు ఖర్చు కూడా రావడం లేదు. ఎకరాకు రూ. 8వేలు వరకు ఖర్చుచేస్తున్నాం. మంచు కారణంగా ఏటా నష్టాలు తప్పడం లేదు.

– తొత్తడి రామారావు, రైతు, సేతు భీమవరం, జి.సిగడాం

అప్రమత్తంగా ఉండాలి



మంచు ప్రభావం వల్ల మామిడి రైతులు అప్రమత్తంగా ఉండాలి. పూత దశలో నష్టం కలిగే అవకాశం ఉంది. శుక్రవారం విపరీతంగా మంచు కురిసింది. రైతులు వ్యవసాయ అధికారుల సూచించిన మందులనే పిచికారీ చేయాలి.

– అనూష, హార్టికల్చర్ అధికారి, రణస్థలం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో దట్టంగా కురుస్తున్న మంచు

కామాక్షిమాతకు పుష్పార్చన



నగరంలోని పాండ్రంగి వీధి కామాక్షిదేవి పీఠంలో అమ్మవారికి పుష్యమాస శుక్రవారం సందర్భంగా పుష్పార్చనలు నిర్వహించారు. పీఠం నిర్వాహకులు వేదుల సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు.

- శ్రీకాకుళం కల్చరల్

కాలభైరవ పీఠంలో బాలస్వామీజీ



మైసూర్ దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామీజీ (బాల స్వామి) బలగలోని బాల త్రిపుర కాలభైరవపీఠం దేవాలయాన్ని శుక్రవారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకున్నాక నాగావళి నదికి పూజలు చేశారు. అనంతరం పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ స్వామీజీని సత్కరించారు.

- శ్రీకాకుళం కల్చరల్

ప్రమాదమని తెలిసినా



జాతీయ రహదారిపై ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. బైపాస్ కూడలి తదితర ప్రాంతాల్లో ఆటో వెనుక వేలాడుతూ వెళుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి ఇలాంటి ప్రయాణాలకు కట్టడి చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

- ఎచ్చెర్ల క్యాంపస్

మహిళా కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి



ఫలితాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ఐదో సెమిస్టర్ ఫలితాలు వెలువడ్డాయి. శుక్రవారం కళాశాలలో డాక్టర్ బీఆర్‌ఏయూ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్‌తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు విడుదల చేశారు. బీఏ 97.10 శాతం, బీకాం జనరల్ 100 శాతం, బీకాం ఒకేషనల్ 100 శాతం, బీఎస్సీ 77.11 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మొత్తం 85.68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పీఎస్ కనకదుర్గ, వై.ప్రశాంతి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సీహెచ్ కాత్యాయని, కె..సంతోష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం



డ్రైవర్‌కు చాక్లెట్ ఇస్తున్న జిల్లా ప్రజారవాణా అధికారి విజయ్‌కుమార్

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖవంతం అని జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం ఏపీఎస్‌ఆర్టీసీ కాంప్లెక్సులో శుక్రవారం డ్రైవర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా 'డ్రైవర్ దేవుళ్ల'కు గులాబీలు, చాక్లెట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఒకటి, రెండు డిపో మేనేజర్లు హనుమంతు అమరసింహుడు, కె.ఆర్.ఎస్.శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు వెదుళ్ల రమేష్, ఎ.గంగరాజు, అధికారులు ఎల్.ఎస్.నాయుడు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, దక్షిణామూర్తి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కృష్ణవేణిని పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం ఎచ్చెర్ల మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. అజ్జరాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోర సాయిరాంరెడ్డి తల్లి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బోర కృష్ణవేణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమెను పరామర్శించారు. ఫరీదుపేట గ్రామానికి చెందిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తకోట రంగనాథం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, ఎంపీటీసీ బోర గోవిందరెడ్డి, నాయకులు దుంప చిన్నారెడ్డి, బచ్చుమల్లేసు, అలపన సత్యనారాయణ, పాత్రుని రమణ, కోటిపాత్రుని హరికృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

జీవో 117 సవరణ ఉత్తర్వులతో పాఠశాల విద్య నిర్వీర్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: కూటమి ప్రభుత్వం 117 జీవో రద్దు పేరిట తీసుకొచ్చిన సవరణ ఉత్తర్వులతో సర్కారీ పాఠశాలల్లో విద్య నిర్వీర్యమౌతుందని.. ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలన చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగి మురళీమోహన్, దానేటి కేశవరావు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పప్పల రాజశేఖరరావు, రాష్ట్ర సహాధ్యక్షులు బి.రవికుమార్, కరణం సీతరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పీఆర్‌టీయూ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

ముగిసిన నాక్ పీర్ కమిటీ పర్యటన



ప్రిన్సిపాల్‌కు నివేదిక అందజేస్తున్న మంజునాథ్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో రెండు రోజుల నేషనల్ అక్రిడేషన్ అండ్ అసెస్‌మెంట్ కమిటీ(నాక్) పరిశీలన శుక్రవారంతో ముగిసింది. బెంగళూరుకు చెందిన నాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ మంజునాథ్, కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ జోగెన్సర్, సభ్యులు ప్రొఫెసర్ సంతోష్ కోటి కళాశాలలో రెండో రోజు విద్యార్థులతో, అధ్యాపకులతో సమావేశమై ప్రగతి, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, ఐక్యుఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ రోణంకి హరిత పాల్గొన్నారు.


9న బాడీబిల్డింగ్ పోటీలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 9న జరగనున్న 30వ రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీలను విజయవంతం చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం తన క్యాంప్ ఆఫీసులో పోస్టర్‌ను ఆవిష్కరించారు.విజేతలకు రూ.1,25000 నగదు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని వద్దాది విజయ్‌కుమార్, బలగ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ కోశాధికారి తిరుమలరావు ఇప్పిలి, ఎస్.కిరణ్‌కుమార్, నక్క రామన్న, కలగ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జి.లక్ష్మణ్, ఎస్.హేమంత్, ఎస్.నందిని, ఎం.గాయత్రిలను బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ నూర శ్రీనివాసరావు శుక్రవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

విరిగిన విద్యుత్ స్తంభం

గార : మండల కేంద్రం గార శివారులో ఇసుక డీసిల్టేషన్ ఏరియాలో సీఎస్పీ రోడ్డు పక్కనున్న పాత విద్యుత్ స్తంభాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విరిగిపోయింది. మంచు కురుస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో ఎవరికీ ప్రమాదం జరగలేదు. అనంతరం సిబ్బంది విద్యుత్ పనులు చేపట్టారు.

ఓటు హక్కు వజ్రాయుధం



మాట్లాడుతున్న ఎస్.వి.లక్ష్మణమూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని ఎచ్చెర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.లక్ష్మణమూర్తి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీసీ కె.ఆర్.రజిని, తహశీల్దార్ బి.గోపాలరావు, జిల్లా జాతీయ సేవాపథకం సమన్వయకర్త దంతులూరి వనజ, డీటీ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

ఎచ్చెర్ల క్యాంపస్: కుటుంబ కలహాల నేపథ్యంలో ధర్మవరంలో అన్నదమ్ముల కుటుంబాలు కొట్లాటకు దిగాయి. ఈ ఘటనలో గొడ్డి జానకిరాము, గొడ్డి చిన్నారావుల ఫిర్యాదుల మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు.

ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగింది



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న గణపతి సచ్చిదానంద స్వామీజీ



పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగర పరిధిలోని 'చిం' దత్తక్షేత్రంతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగిందని, క్షేత్రం కూడా అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడుస్తోందని మైసూరు దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. దత్తక్షేత్రం పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. గం గణపతి, దత్తాత్రేయస్వామి, గాయత్రీమాత, నవగ్రహాలు, కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణాలు భక్తుల సహకారంతో త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. విలువలతో కూడిన విద్య నేటి యువతకు అవసరమన్నారు. అనంతరం యాగశాలలో నిర్వహిస్తున్న దత్తహోమం పూర్ణాహుతి కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు. నాగేంద్రస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. వేదికపై శ్రీచక్రార్చన పూజలు చేశారు. శ్రీవాణీ విద్యాలయం నిర్వాహకులు దుంపల ఈశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గవర గోవిందరావు, సభ్యులు పేర్ల బాలాజీ, పన్నాల రామకృష్ణ, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, నిక్కు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాగావళి రాగ సాగర

సాయంత్రం నాగావళి రాగ సాగర పేరుతో నిర్వహించిన నాద చికిత్సా ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సంగీతం ద్వారా అనేక రోగాలు నయమవుతాయని చెప్పారు.ఈ క్షేత్రానికి రు.50లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నామని, దాంతో వచ్చే వడ్డీతో నిత్య పూజలు జరిపించాలని సిబ్బందికి సూచించారు. ఈయనతో పాటు దత్త విజయానంద తీర్థస్వామి, ఎమ్మెల్యే గొండు శంకర్, భక్తులు పాల్గొన్నారు.

బాలికా విద్యతోనే అభివృద్ధి

బాలికల హక్కులను పరిరక్షించాలని, బాలికా విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జి.సిగడాం, రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు మండలాల్లో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

- జి.సిగడాం/రణస్థలం/ఎచ్చెర్ల



జి.సిగడాం కేజీబీవీలో బాలికా దినోత్సవం



జి.సిగడాం: సంతవురిటిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్, వైద్యశాఖ సిబ్బంది



ఎచ్చెర్ల: మురపాకలో కూరగాయలతో బాలికా దినోత్సవానికి స్వాగతం పలికిన విద్యార్థులు



ఎచ్చెర్ల: బుడుమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



రణస్థలం: లంకపేట కేజీబీవీలో యోగాసనాలు వేస్తున్న బాలికలు